**పత్రికాప్రకటన** **కాకినాడ, సెప్టెంబర్ 30, 2019.**

పరిపాలనలో రాష్ట్రాన్ని ఆదర్శంగా నిలపాలి.

నిరుద్యోగుల కలలను సాకారం చేసిన సియం జగన్.

వార్డు సచివాలయ సిబ్బందికి నియామక పత్రాలు అందజేసిన వ్యవసాయ శాఖ మంత్రి కురసాల కన్నబాబు.

రాష్ట్రంలో అక్టోబర్ 2వ తేదీ నుండి ప్రారంభించనున్న గ్రామ,వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, రాష్ట్రాన్ని దేశంలో ఆదర్శంగా నిలపాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార శాఖల మంత్రి కురసాల కన్నబాబు సూచించారు. సోమవారంనాడు కాకినాడ రంగరాయ వైద్య కళాశాల ఆడిటోరియంలో జిల్లాలోని పట్టణ ప్రాంతాల్లో ఏర్పాటైయ్యే వార్డు సచివాలయాల ఉద్యోగులకు నియామక పత్రాలను మంత్రి అందచేసారు. ఈ సందర్భంగా మంత్రి కురసాల కన్నబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో రికార్డు సమయంలో గ్రామ, వార్డు సచివాలయాల సిబ్బంది నియామకం పూర్తి అయిందని, ఇటువంటి చర్య దేశంలోని ప్రప్రధమని అన్నారు. రాష్ట్రంలో నిరుద్యోగుల కలలను ముఖ్యమంత్రి సాకారం చేసారని, ఏవరు ఊహించని విధంగా ఉద్యోగ నియామకాలు చేపట్టారని అన్నారు. గతంలో ఉద్యోగాలు భర్తీ కోసం ఆందోళనలు చేపట్టే వారని, రాష్ట్రంలో ఉద్యోగాల కోసం ఎటువంటి ఆందోళన అవసరం లేకుండా ఒకే సారి లక్షా 26 వేల మందికి ఉద్యోగాలు కల్పించడం చరిత్రలో సువర్ణ అక్షరాలతో వ్రాయవలసిన సమయం అన్నారు. సచివాలయాల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్ధులు క్షేత్ర స్ధాయిలో చిత్తశుద్ధితో సేవా భావంతో పని చేయాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతినిధులుగా ప్రజలకు సేవలు అందేంచాలన్నారు. ఈ అభ్యర్ధుల ఎంపిక పూర్తి పారదర్శకతతో ప్రతిభ ఆధారంగా జరిగిందన్నారు. అభ్యర్ధులకు పోస్టింగ్ లను తాము కోరుకున్న ప్రాంతాన్ని ఇచ్చే విధంగా మూడు ఆప్షన్లను ఇవ్వడం జరిగిందన్నారు. ఇంకా కొన్ని పోస్టులు భర్తీ చేయవలసివున్నదని, దీని కోసం కటాఫ్ మార్కులు తగ్గంపు పై ప్రభుత్వం పరిశీలన ఉందన్నారు. అభ్యర్ధుల ఎంపిక సమర్ధవంతంగా నిర్వహించిన కలక్టర్ తో పాటు జిల్లా యేంత్రాంగం సేవలను ఈ సందర్భంగా అభినందించారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలక్టర్ డి.మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ కార్యదర్శులు, ఇప్పటికే నియమితులైన వాలంటీర్లతో సమన్వయం చేసుకొని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేయాలన్నారు. క్షేత్ర స్థాయిలో సేవలను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా చేపట్టాలన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిటీ శాసన సభ్యులు ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తమ పాద యాత్రలో చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొని లక్షా 26 వేలు ఉద్యోగాలు ఒకే సారి ఇవ్వడం ఒక చారిత్రాత్మక విషయమన్నారు. సెప్టెంబర్ 30న రాష్ట్ర చరిత్రలో ఉద్యోగపరంగా విప్లవంగా మిగిలిపోతుందన్నారు. సచివాలయ సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించి ప్రభుత్వ ప్రతిష్టను పెంచాలనీ, అవినీతికి ఆస్కారం లేని పరిపాలన అందించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కాకినాడ నగర మేయర్ సుంకర పావని మాట్లాడుతూ సచివాలయాల ఏర్పాటు ఒక మంచి నిర్ణయమని, ప్రజలకు సకాలంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అందించే వీలవుతుందన్నారు.

కాకినాడ మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ కె.రమేష్ మాట్లాడుతూ జిల్లాలోకని పట్టణ ప్రాంతాన్ని ఏర్పాటు చేసే వార్డు సచివాలయాల కోసం 6కేటగిరీల్లో 1540 పోస్టులు మంజూరయ్యాయని వీటిలో 753 మందికి నియామక పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. వార్డు పరిపాలనా కార్యదర్శి పోస్టులకు సంబంధించి 253 మంది ఎంపిక ప్రక్రియ జరుగుతుందన్నారు. కాకినాడ నగరంలో 100 వార్డు సచివాలయాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వీటికి అవసరమైన భవనాలు గుర్తించడంతో పాటు ఫర్నిచర్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు కమీషనర్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషన్ కమీషనర్ సిహెచ్.నాగ నర్సింహారావు,కార్పొరేటర్లు రాగిరెడ్డి చంద్రకళాదీప్తి, ఆర్.సత్యన్నారాయణ, వి.బాలాజీ, కిషోర్ కుమార్, ఎన్.సుజాత తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )